ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 03.10.2024 సమయం : 13.10 గంటలు

1. రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు , కుటుంబ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించారు.
2. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన హైడ్రా కూల్చివేతలను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, ఈమేరకు ఒక కార్యాచరణ చేపట్టనున్నట్టు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు.
3. నల్గొండ పట్టణంలో 500 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.
4. మనీ లాండరింగ్ కేసులో , మాజీ ఎంపీ క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ సమన్లు జారీ చేసింది.
5. తెలంగాణా సంస్కృతీసంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలలో భాగంగా ఈరోజు రెండో రోజు అటుకుల బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తారు.

-------

**<u>ముఖ్యమంత్రి కార్డుల ప్రారంభం</u>**

రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు , కుటుంబ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన – తమ ప్రభుత్వం 10 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని , 30వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడం తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రతిపక్షాలు తమ పార్టీ కార్యక్రమాలను అనవసరంగా విమర్శిస్తున్నాయన్నారు. అవసరమైతే తాము మూసీ ప్రక్షాళనపై అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

Sound Byte …..

PTC, Hyderabad

**DIGITAL SMART CARD/KRMNGR:**

కరీంనగర్ రూరల్ మండలం తాహెర్ కొండాపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రోజు ప్రారంభించారు. "వన్ స్టేట్ వన్ కార్డు " కార్యక్రమంలో భాగంగా దీనిని చేపట్టినట్టు మంత్రి తెలిపారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతుల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

Ptc/Krmngr

**ADD DIGITAL CARDS WGL…**

ప్రతీ కుటుంబానికి ఒక గుర్తింపు ఉండేలా , ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ తయారు చేస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేశాయిపేటలో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర అటవీ పర్యావరణ , దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ ఈరోజు ప్రారంభించారు. నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా , బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే జరుగుతోంది. జిల్లాలోని కొత్తగూడెం , పినపాక, అశ్వరావుపేట, ఇల్లందు నియోజకవర్గాలలో ఎంపిక చేసిన గ్రామాలు , వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ అధికారులు ఆయా కుటుంబాల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. నాగర్ కర్నూల్ ఉయ్యాలవాడలో డిజిటల్ ఫ్యామిలి సర్వేను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రారంభించారు.

పిటిసి, వరంగల్, కొత్తగూడెం, నాగర్ కర్నూల్

**KISHAN REDDY- HYDRA**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కూలుస్తూ ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం చేస్తున్నదని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు హైదరాబాదులో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ,హైడ్రాకు పెట్టే ఖర్చులో సగం ఖర్చుతో నగర డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయవచ్చన్నారు. ఇందు కోసం ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్రప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

... బైట్ ...

పేదల ఇళ్లు కూల్చివేయటం అవివేకచర్య అని ఇది ,దుందుడుకు నిర్ణయంగా మంత్రి అభివర్ణించారు. ఇటువంటి చర్యలను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని దీనికి అనుగుణంగా తమ పార్టీ కార్యాచరణ రూపొందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈమధ్య కాలంలో బి ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీల నాయకులు అనుచిత భాషను వాడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఈ రెండు పార్టీలను ప్రజలు బహిష్కరించాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధులు ,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

--Dy .Director /RNU

**<u>నల్లగొండ- కోమటిరెడ్డి</u>**

నల్గొండ పట్టణంలో 500 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు... నల్గొండ పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి ఈ రోజు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. నల్లగొండ శివారు కాలనీలలో సీసీరోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రకాశం బజార్ లో 90లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నాన్ వెజ్ మార్కెట్ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ,.. నల్గొండ

పట్టణ ప్రజలకు పరిశుభ్ర తాగు  నీటిని అందించేందుకు 400 కోట్ల రూపాయలతో 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 15 తాగినీటి ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు.  నల్లగొండ ను స్వచ్ఛ నల్లగొండగా మార్చే క్రమంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు.  మహాత్మగాంధీ యూనివర్సిటీ పక్కన హరిత హోటల్ నిర్మాణానికి పర్యాటక శాఖ ద్వారా 25 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ఆయన చెప్పారు.

—పిటిసి, నల్లగొండ

<u>**హరీష్ రావు**</u>

మూసి సుందరీకరణ పేరుతో ఇండ్లు కూలగొట్టడం  , ఫార్మాసిటీ పేరుతో భూములు లాక్కోవడంతో ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి పాలననూ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని  BRS MLA మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు  , ఈరోజు సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలంలో ఫార్మాసిటీ కీ  3200  ఎకరాలు భూమి సేకరిస్తున్న గ్రామాల్లో హరీష్ రావు పర్యటించారు. రైతులతో మాట్లాడి, రైతులకు అండగా నిలుస్తానని చెప్పారు. బిఆర్ఎస్  హాయాం లోనే ఫార్మా సిటీ కోసం  15  వేల ఎకరాలు స్వీకరిస్తే... అక్కడ ఫోర్త్ సిటీ పేరుతో ముఖ్యమంత్రి తన అనుమాయులకు 10 వేల ఎకరాలు కట్టబెడుతూ , మరో 5 వేల ఎకరాలలో సాఫ్ట్వేర్ రంగం ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు.

PTC

<u>**క్రికెట్**</u>

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్- HCA మనీ ల్యాండరింగ్ కేసుకు సంబంధించి , హెచ్ సి ఎ మాజీ అధ్యక్షుడు, క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను ఈరోజు తన ఎదుట హాజరుకావాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్  ఆదేశించింది. HCA అధ్యక్ష పదవి కాలంలో మహమ్మద్ అజారుద్దీన్ నిధుల అవకతవకలకు పాల్పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి.

- ఎంఎస్ఎల్

**BATUKAMMA OVERALL:**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు  రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈరోజు రెండో రోజు అటుకుల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు ఘనంగా నిర్వహించనున్నారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుగుతాయి. హైదరాబాద్  రవీంద్ర భారతిలో ఈ సాయంత్రం అటుకుల  బతుకమ్మ సంబరాలు  నిర్వహిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా మొదలయ్యాయి. జిల్లా  వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని దేవాలయాలు ,  కూడళ్ళలో రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ మహిళలు  నిన్న తొలిరోజు సంప్రదాయ నృత్యాలు చేశారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా అటుకుల బతుకమ్మకు పూజలు చేయనున్నారు. ఆసిఫాబాద్  జిల్లా కేంద్రంలో నిన్న జరిగిన ప్రారంభవేడుకల్లో ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొన్నారు.
Ptc Hyderabad/Asifabad

**శరన్నవరాత్రి ఉత్సవాలు....**

అలంపూర్ జోగులాంబ ,  వేములవాడ రాజరాజేశ్వరి ,  వరంగల్ భద్రకాళి , ఏడుపాయల వనదుర్గా అమ్మవార్ల ఆలయాలతో  సహా పలు  ఆలయాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.  శరన్నవరాత్రి  ఉత్సవాల  సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో  శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.  యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి అనుబంధ శివాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈనెల 12 వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.  రాజన్న సిరిసిల్ల జిల్లా  వేములవాడ ,  శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో  12వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.
-- PTCs /Karimnagar/Yadadri,/Rajanna sirisilla

**RUSH:**

దసరా పండుగ సెలవులతో , సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాలకు చెందిన వారు రైళ్లలో తమ స్వస్థలాలకు తరలివెళుతుండటంతో ప్లాట్‌ఫారమ్‌లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మరోవైపు అటు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

(HYD-PTC)

**SINGOORU WATER**

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు మరోసారి వరద ప్రవాహం రావడంతో , నిన్న సాయంత్రం ప్రాజెక్టు రెండు గేట్లు తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు.

Ptc/sangareddy

**RAIN.....**

సంగారెడ్డి జిల్లాలో ఓ మోస్తరు వర్షపాతం కురిసింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సంగారెడ్డి పట్టణంలో పలు రహదారులు జలమయం అయ్యాయి.

Ptc , sangareddy

**SCHOLARSHIP:**

విదేశాల్లో పీజీ పీహెచ్ డి చేసే ఎస్సీ విద్యార్థులకు , కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాSC DO విజయ లక్ష్మి తెలిపారు.

Ptc/Rajannaa sirisilla